క్లుప్తంగా

అశ్వారావుపేట కాంగ్రెస్ అభ్యర్థిగా జారే



- నియోజకవర్గం: అశ్వారావుపేట
- పేరు: జారే ఆదినారాయణ
- స్వగ్రామం: గండుగులపల్లి, దమ్మపేట మండలం
- విద్యార్హత: ఎమ్మెస్సీ(మ్యాథ్స్), బీపీఈడీ
- వయసు: 40 సంవత్సరాలు
- రాజకీయ ప్రస్థానం: అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగానికి రాజీనామా చేశారు. 2014లో బీఆర్ఎస్ తరఫున అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2018లో మళ్లీ టికెట్ ఆశించినా దక్కలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం

అశ్వాపురం: మండల పరిధిలోని తుమ్మలచెరువు గ్రామ పంచాయతీలోని కుర్నాపల్లి కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడు కోరెం శ్రీనివాస్‌ను సోమవారం పాఠశాలలో స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండయ్య, సుజాత, మాజీ సర్పంచ్ వంకా సత్యనారాయణ, గ్రామస్తులు బొల్లి సుధాకర్, వంకా రవి, మధు, సమ్మయ్య, భద్రయ్య, గోపయ్య, నాగరాజు, మోహన్‌రావు, శృతి, జ్యోతి, కాంతమ్మ, శైలజ, సుబ్బలక్ష్మి, అంగన్‌వాడీటీచర్లు వెంకటరమణ, రమణ, స్థానికులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ



సుమన్ చేతుల మీదుగా బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

భద్రాచలంటౌన్: భద్రాచలంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు కరాటే పోటీల్లో సత్తా చాటారు. ఈనెల 5న ఖమ్మంలో జరిగిన 27వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో 5వ తరగతి విద్యార్థి చిరుహాసిని ప్రథమ స్థానంలో నిలవగా, 1వ తరగతి విద్యార్థి పునీత్ కుమార్ తృతీయ స్థానంలో నిలిచాడు. సినీ హీరో సుమన్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్న వారిని సోమవారం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆదివాసీల హక్కుల కోసం నిలదీయండి

భద్రాచలంటౌన్: ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను ఆదివాసీల హక్కుల పరిరక్షణ ఏది అని నిలదీయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని గోళ్లగట్ట రోడ్డులో సోమవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు కల్పించిన హక్కులను ప్రస్తుత రాజకీయ పార్టీలు నీరుగార్చే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఎటువంటి కుట్రలు తెలియని పచ్చని ఆదివాసీ గూడేలాలో వర్గాలు ఏర్పాటు చేసి కొట్టుకు చచ్చే విధంగా రాజకీయ విరోధులను చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైన రాజకీయ నాయకులు ఆదివాసీల మధ్య చిచ్చు పెట్టే విధానాలు మానుకోని సంక్షేమానికి హామీ ఇవ్వాలని ఆయన కోరారు. సమావేశంలో వజ్జా నరసింహారావు, చీమల నరసింహారావు, కాక సురేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వారికే ఓటు

భద్రాచలంటౌన్: భద్రాచలం డివిజన్‌లోని ఆదివాసీలు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వారికే తమ ఓటు వేస్తామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సొంది మల్లు దొర అన్నారు. పట్టణంలోని గిరిజన అభ్యుదయ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన డివిజన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పోడు భూములకు వారసత్వపు హక్కు కల్పించడంతో పాటు ఏజెన్సీలో ట్రైబల్ చట్టాలపై అవగాహన లేని అధికారులను తొలగించాలనని అన్నారు. ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి 5వ షెడ్యూల్ ఏరియాను జోనల్ పరిధిలో నుంచి తొలగించి జోనల్ స్థాయి ఉద్యోగాలన్ని ఆదివాసీలతో భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఏజన్సీలోని చదువుకున్న ప్రతి ఆదివాసీ యువకుడికి స్వయం ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్స్ నెరవేర్చే వారికే తమ ఓటు వేస్తామని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో సోయం శ్రీను, దబ్బా అనిల్ కుమార్, రమేష్, కృష్ణ, సర్వేశ్వరరావు, లక్ష్మీనర్సు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లలో ఇండిపెండెంట్ల హవా

- పినపాకలో ఇద్దరు నామినేషన్
- అశ్వారావుపేటలో నలుగురు..
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు పోటాపోటీ

మణుగూరుటౌన్: పినపాక నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి సోమవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాఘవరెడ్డి తెలిపారు. స్వతంత్ర్య అభ్యర్థి పాల్వంచ దుర్గ, భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యత కేంద్రం (ఎంఎల్) స్వతంత్ర్య అభ్యర్థి వాసం మంగయ్యలు నామినేషన్ దాఖలు చేశారన్నారు. నామినేషన్ పత్రాలను ఐటీడీఏ పీఓ, రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్‌కి సమర్పించారు.

అశ్వారావుపేట: అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థులుగా సోమవారం 5 నామినేషన్లు దాఖలయ్యాయి. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేయగా.. ఇండిపెండెంట్ అభ్యర్థులు కంగాల కల్లయ్య, కల్లూరి కిషోర్, ఆంగోతు కృష్ణ, కుంజా నాగమణి నామినేషన్లను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి పర్సా రాంబాబు తెలిపారు.



అశ్వారావుపేట: నామినేషన్ దాఖలు చేస్తున్న కంగాల కల్లయ్య

తెల్లం వెంకట్రావు..

భద్రాచలం: ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ తరుపున డాక్టర్ తెల్లం వెంకట్రావ్ సోమవారం మొదటి సెట్‌తో నామినేషన్ వేశారు. కొద్ది మంది అనుచరులతో ఆర్‌డీఓ కార్యాలయానికి వెళ్లిన ఆయన.. మొదటి సెట్ నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి మంగీలాల్‌కు అందజేశారు. అదేవిధంగా డమ్మీగా వెంకట్రావ్ సోదరి, దుమ్ముగూడెం జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ మరో నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. దీంతో ఇప్పటి వరకు మొత్తం మూడు నామినేషన్లు భద్రాచలంలో నమోదయ్యాయి. కాగా 8వ తేదీన సీపీఎం పార్టీ అభ్యర్థి కారం పుల్లయ్య, 9వ తేదీన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య నామినేషన్ వేయనున్నారు.



మణుగూరుటౌన్: నామినేషన్ పత్రాలు అందజేస్తున్న పాల్వంచ దుర్గ

ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి



బూర్గంపాడు: లక్ష్మీపురంలో సభాస్థలిని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

బూర్గంపాడు: ఈ నెల 13న లక్ష్మీపురం గ్రామంలో జరగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సూచించారు. సోమవారం లక్ష్మీపురంలో ఏర్పాటు చేయనున్న సీఎం ప్రచార సభాస్థలిని ఆయన పరిశీలించారు. సభాస్థలిని చదును చేసి శుభ్రం చేయాలని, సభా వేదికను అనువుగా ఏర్పాటు చేయాలన్నారు. సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, కామిరెడ్డి రామకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్పీ పరిశీలన..

లక్ష్మీపురంలోని సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభాస్థలిని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, సీఐ వినయ్‌కుమార్, ఎస్సై రాజ్‌కుమార్‌లు పరిశీలించారు. సభాస్థలిలో ఏర్పాట్లపై వారు చర్చించారు.



దమ్మపేట: సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

ఎమ్మెల్యే మెచ్చా పరిశీలన..

దమ్మపేట: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న, కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాటుకు అనువైన స్థలాన్ని, స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి పరిశీలించారు. సోమవారం మండల పరిధిలోని మల్లారం గ్రామంలోని రైతు వేదిక సమీపంలోని పది ఎకరాల విస్తీర్ణంలో గల స్థలాన్ని బహిరంగ సభకు అనువైనదిగా భావించి, పరిశీలించారు. ఈ బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేయాలని అనుచరులకు దిశానిర్దేశం చేశారు. పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ కూడా తన పోలీస్ సిబ్బందితో కలసి సభా స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జ్ ఉప్పల వెంకటరమణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, నాయకులు దారా యుగంధర్, దారా మలికార్జునరావు, పర్వతనేని రామకృష్ణ, చిన్నశెట్టి సత్యనారాయణ, యార్లగడ్డ బాబు, అబ్దుల్ జిన్నా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను వివరించండి

మణుగూరుటౌన్: ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రజా శ్రేయస్సు కోసం తెచ్చిన అనేక పథకాలను ప్రజలకు వివరించాలని కర్ణాటక ఎమ్మెల్సీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జ్ వైఎం.సతీష్ అన్నారు. సోమవారం మణుగూరు పట్టణంలోని పినపాక నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి పొడియం బాలరాజుతో కలిసి పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన ఆయన.. కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అమలు కానీ హామీలను, కాంగ్రెస్ అసంపూర్తి హామీలను ప్రజలకు వివరించినప్పుడే గెలుపు సులువు అవుతుందని అనానరు. ఈనెల 9వ తేదీన నామినేషన్ దాఖలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ రుక్మారావు, జిల్లా సమన్వయకర్త సోము సుందరం, అసెంబ్లీ కన్వీనర్ పున్నం భిక్షపతి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు దేవేంద్ర వరప్రసాద్, ఎనుగుల వెంకట్రామ మూర్తి, మహిళ మోర్చ అధ్యక్షురాలు చిర్రా సరస్వతి, మండల అధ్యక్షుడు లింగంపల్లి రమేశ్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ సతీష్

ప్రచార సామగ్రి పంపిణీ



ఎన్నికల ప్రచార సామగ్రి పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుజాత, నాయకులు

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు, మొండికుంట, ఆనందాపురం, అమెర్ద, కళ్యాణపురం, మిట్టగూడెం, పాములపల్లి గ్రామ పంచాయతీల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు ఎన్నికల పోస్టర్లు, ఆరు గ్యారంటీ కార్డులు, కరపత్రాలు, ఇతర ప్రచార సామగ్రిని ఎంపీపీ ముత్తినేని సుజాత పంపిణీ చేశారు. జిల్లా కో ఆప్షన్ సభ్యుడు షర్ఫియుద్దీన్, ఎంపీటీసీ ఏనిక రవి, కాంగ్రెస్ నాయకులు ముత్తినేని వాసు, వేములపల్లి రమేష్, ఓరుగంటి రమేష్, గొల్లపల్లి నరేష్, ప్రవీణ్, శివగౌడ్, శ్రీను, భాస్కర్, సురేష్, అంజిబాబు, కొండలరావు, నాగేశ్వరరావు, మల్లయ్య, రవి, వెంకన్న, బచ్చు వెంకటరమణ, నాయకులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

మణుగూరురూరల్: మండలంలోని కాళిమాత ఏరియాలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి శివకుమార్ వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్యపరీక్షలు చేసి నివారణ మందులను పంపిణీ చేశారు. అనంతరం ఇంటింటి సర్వే చేసి ప్రజలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పీహెచ్‌సీలో టీ–హబ్ ద్వారా అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ సత్తెమ్మ, రాంప్రసాద్, కుమారి, రవి,రత్తమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామాల్లో..

చర్లరూరల్: ఏజెన్సీ గ్రామాలైన కందిపాడు, వెంకటచెరువు, క్రాంతిపురం గ్రామాల్లో సోమవారం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సెంట్రల్ టీం పర్యటించింది. ఆయా గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. మూడు గ్రామాల్లో మొత్తం 213 మంది నుంచి రక్త నమూనాలను సేకరించి రాపిడ్ డయాగ్నస్టిక్ పరీక్షలు నిర్వహించారు. ఒక్కరికి మాత్రమే మలేరియా పాజిటివ్ నమోదు అయినట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమ తెరలను కట్టు కోవాలని, నీరు నిల్వలేకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొయ్యూరు పీహెచ్‌సీ వైద్యులు శ్రీధర్,మనీష్ కుమార్, పాండేవ్ భట్, నరేంద్ర చంద్ర మున్సీ, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ హనుమంతు, హెల్త్ సూపర్ వైజర్ రాంప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్ వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్లు నరసింమారావు, ధర్మారావు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



చర్లరూరల్: ప్రజలకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ

అశ్వాపురం: అశ్వాపురం నూతన తహసీల్దార్‌గా స్వర్ణలత సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు తహసీల్దార్‌గా ఉన్న రమాదేవిని కలెక్టరేట్‌కు.. కలెక్టరేట్‌లో ఈ–సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న స్వర్ణలతను ఇక్కడి తహసీల్దార్‌గా బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

లక్ష్మీపురానికి చేరిన బైక్ యాత్ర

దుమ్ముగూడెం: భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపు కోరుతూ భద్రాచలంకు చెందిన ప్రకాష్ చేపట్టిన మోటార్ సైకిల్ యాత్ర సోమవారం లక్ష్మీనగరం చేరుకుంది. సైకిల్ యాత్ర ద్వారా ప్రచారం చేస్తున్న ప్రకాష్‌కు మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి స్వాగతం పలికారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రకాష్ మోటార్ సైకిల్‌పై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, నాయకులు ఎండి.జానీపాషా, తునికి కామేష్, ఎంపీటీసీలు మడకం రామారావు, సోడి తిరుపతి రావు, సర్పంచ్ తెల్లం రామకృష్ణ, దన్నిన అప్పారావు, కొండపల్లి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్‌కు తరలిరండి..

దుమ్ముగూడెం: భారతీయ జనతా పార్టీ భద్రాచలం అసెంబ్లీ అభ్యర్థి కుంజా ధర్మారావు నామినేషన్ కార్యక్రమానికి బీజేపీ శ్రేణులు తరలిరావాలని మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్ సోమవారం పిలుపునిచ్చారు. ఈ నెల 8వ తేదీన నామినేషన్ వేస్తున్న సందర్భంగా బీజేపీ శ్రేణులు తరలిరావాలని ఆర్లగూడెం, రాజుపేట, పెద్ద కమలాపురం, భీమవరం, కొత్తపల్లి, చెరుపల్లి గ్రామాల్లో కరపత్రాలను పంచారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుర్సం వసంతరావు, నాయకులు కాక రాంబాబు, తెల్లం చలపతి, కొర్స రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

అశ్వాపురం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులు కందిమళ్ల శ్రీధర్‌రెడ్డి, ఎడ్ల సంతోష్‌రెడ్డి దశ దినకర్మ కార్యక్రమానికి సోమవారం పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు హాజరై శ్రీధర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ ముత్తినేని సుజాత, మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ సుధీర్, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులున్నారు.

విగ్రహ ఏర్పాటుపై హర్షం

భద్రాచలంటౌన్: భద్రాచలం అంబేడ్కర్ సెంటర్‌లో కాంస్య విగ్రహం ఏర్పాటుకు మాట ఇచ్చి నిలబెట్టుకున్నారంటూ భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు పట్టణంలోని పలు కుల సంఘాల వారు ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్లో సోమవారం జరిగిన పలు కుల సంఘాల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సరేళ్ళ నరేష్ పాల్గొని మాట్లాడారు. సమావేశంలో రవికుమార్, పాల్‌రాజ్, ప్రసాద్, తిరుపతయ్య, సబవరాజు, వెంకటేష్, సందీప్, శ్రీను, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మాఫియాను అరికట్టాలి

బూర్గంపాడు: మండల పరిధిలోని సోంపల్లి, బుడ్డగూడెం పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మాఫియాపై చర్యలు తీసుకోవాలని బుడ్డగూడెం గ్రామానికి చెందిన సోడే రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ రెండు గ్రామాలకు చెందిన ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులు రాత్రివేళల్లో అతివేగంగా ట్రాక్టర్లు నడుపుతూ.. ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఎవరైనా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అధికారులకు సమాచారమిస్తే వారిపై భౌతికదాడులకు దిగుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై పోలీస్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కోరారు.

విద్యార్థి దశ ఎంతో కీలకం

భద్రాచలంటౌన్: విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి, ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, విద్యార్థి దశ యువతకు ఎంతో కీలకమని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. స్థానిక కూనవరం రోడ్డులోని వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మినీ ఇంపాక్ట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వాలన చేసి మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదవడమే ఉన్నత శిఖరాలను అవరోధించడంతో పాటు వారి భవిష్యత్తుకు సోపానమని అన్నారు. తెలుసుకోవడం, చదవడం, రాయడం, ఇతరులతో చదువుకున్న విషయాలను చర్చించడం ఈ ప్రక్రియ నిరంతరం చేస్తుంటే చదివినది జీవితకాలం గుర్తుంటుందని పేర్కొన్నారు. పలువురు వక్తలు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, లక్ష్య సాధన, సమయపాలన, పబ్లిక్ స్పీకింగ్, మానసిక ఒత్తిడిని జయించడం ఎలా అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి ప్రెసిడెంట్, డైరెక్టర్ ఇంటూరి భాస్కర్, శ్రీనివాస్ సోన్, శ్యామ్‌నాథ్, నరేంద్ర, నళిని, రాము కమల్, రమేష్, అంజయ్య, సునీల్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఏఎస్పీ పరితోష్ పంకజ్

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే వీరయ్య

దుమ్ముగూడెం: మండలంలోని కమాలాపురం గ్రామంలో పలు కుటుంబాలవారు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా.. వారికి భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య పార్టీ జెండాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తనను గెలిపిస్తే అండగా ఉంటానని ఈ సందర్భంగా స్థానికులకు భరోసానిచ్చారు. పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసే విధంగా కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, తెల్లం హరికృష్ణ, దర్శి సాంబశివరావు, బైరెడ్డి సీతారామరావు కుర్సం మారయ్య, డివిజన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ లంక శివ, కోడి చంటి తోటమల్ల సంగీతరావు, సర్పంచ్ కొమరం బాలరాజు, వర్ష ప్రసాద్, వాసం రాము, మాజీ సర్పంచ్ వర్ష గౌరమ్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో..

మణుగూరురూరల్: మున్సిపాలిటి పరిధిలోని పూలమార్కెట్ ఏరియాలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో సుమారు 100 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల కేంద్రంలోని తురుములగూడెం గ్రామ పంచాయతీలోని కొమ్ముగూడెం గ్రామంలో సోమవారం వివిధ పార్టీలకు చెందిన పలువురు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా.. ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్నా అశోక్‌కుమార్, జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ వీరభద్రం, కందుల కృష్ణార్జున్‌రావు, సత్యనారాయణ, గోపాలకృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

చట్టసభల్లో కమ్యూనిస్టులు అవసరం

దుమ్ముగూడెం: చట్టసభల్లో కమ్యూనిస్టులు ఉండడం ప్రాధాన్యమైన విషయమని, భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసం సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం సీపీఎం మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పుల్లయ్యను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలపై చట్టసభల్లో పోరాడుతాడని అన్నారు. 8వ తేదీన నామినేషన్ సందర్భంగా జరిగే బహిరంగ సభకు వేలాది మంది రావాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు యలమంచి రవికుమార్, నాయకులు మర్మం చంద్రయ్య, కోర్స చిలకమ్మా,బొల్లి సత్యనారాయణ, వాగే ఖాదర్ బాబు, కాకా కృష్ణ, ఎండి.బేగ్, బత్తుల వెంకటేశ్వర్లు, నిమ్మల మధు, కోరం వీరభద్రం, వర్ష చిన్నారావు, సర్పంచ్‌లు తోడం తిరుపతిరావు, పూనెం దుర్గ, మీడియం జయ,మడి రాజేష్ పాల్గొన్నారు.

నిజాయితీగా పనిచేస్తా..

భద్రాచలంఅర్బన్: అభివృద్ధి సీపీఎం పార్టీతోనే సాధ్యమవుతుందని, గతంలో భద్రాచలం నియోజకవర్గంలో గెలిచి రుజువు చేసిన సున్నం రాజయ్యను స్ఫూర్తిగా తీసుకుని నిజాయితీగా పని చేస్తానని భద్రాచలం నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్య అన్నారు. సోమవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను గెలిస్తే ఈ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో మాట్లాడతానని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, ఏజే రమేష్, నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, రేణుక, సున్నం గంగ, బాలనర్సారెడ్డి, బ్రహ్మాచారి, వెంకటరెడ్డి, శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయం ఖాయం

చండ్రుగొండ: బీఆర్ఎస్‌పార్టీ ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ ఎన్నికల పరిశీలకులు ఉప్పల వెంకటరమణ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి చండ్రుగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రతి కార్యకర్త ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలన్నారు. కాంగ్రెస్‌పార్టీని గెలిపిస్తే రిమోట్ పాలన ఉంటుందని ఆయన పరోక్షంగా పొంగులేటిని ఉద్దేశించి ఎద్దేవ చేశారు. ఈ నెల 13న, దమ్మపేటలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రచారసభను జయప్రదం చేయాల్సిందిగా కోరారు. సమావేశంలో రైతుబంధు జిల్లా సమన్వయకర్త రావు జోగేశ్వరరావు, మండల నాయకులు దార వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, ఎస్డీ రసూల్, సూరా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నేతల ప్రచారం

బీజేపీ ఆధ్వర్యంలో..

చర్లరూరల్: బీజేపీ నాయకులు తమ పార్టీల గెలుపును కోరుతూ గ్రామాల బాటపట్టారు. సోమవారం మండలంలోని గన్నవరం, గన్నవరం కాలనీ, ఉప్పరిగూడెం, కొయ్యూరు, సుబ్బంపేట తదితర గ్రామాల్లో భద్రాచలం బీజేపీ అభ్యర్థి కుంజా ధర్మాను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీకర్ బిట్రగుంట క్రాంతి కుమార్, నాయకులు యడవల్లి శేషగిరిరావు, ఆలెం సమ్మయ్య, చిడెం జగన్ మోహన్ రావు, సోయం సమ్మయ్య, తాటి నాగరాజు, కాక శ్రీను, హరి, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

మణుగూరుటౌన్: కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం సమితిసింగారం పంచాయతీతో పాటు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు గడప గడపకూ తిరుగుతూ కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లును గెలిపించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్, నాయకులు గాండ్ల సురేశ్, ఆదిలక్ష్మీ, మానస తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

ములకలపల్లి: ములకలపల్లిలో మండలంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం ప్రచారం నిర్వహించారు. పాతగంగారం, ముత్యాలంపాడు, రాచన్నగూడెం, జగన్నాథపురంజీపిల పరిధిలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. భారీవర్షంలోనూ ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను పంచారు. ములకలపల్లి మండలంలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను కోట్లాది రూపాయల వ్యయంతో పరిష్కరించామని, ఓటు వేసి గెలిపించాలని అన్నారు. దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ శనగపాటి మెహరమణి, నాయకులు పుష్పాల చందర్‌రావు, పామర్తి వెంకటేశ్వరరావు, పాలకుర్తి ప్రసాద్, తాటి ప్రవీణ్, నందమూరి సురేశ్, కొండవీటి రాజారావు, ఇనుగటి రాము గోలి రమణ, తాటి ప్రవీణ్, సర్పంచ్‌లు నాగమణి, సవలం సుజాత, గడ్డం భవాని, సున్నం సుశీల, తదితరులు పాల్గొన్నారు.



చర్లరూరల్: పల్లెల్లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

మణుగూరురూరల్: మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి ఆధ్వర్యంలో మండలంలోని కూనవరం, కమలాపురం గ్రామాల్లో పార్టీ నాయకులు సోమవారం గడప గడపకు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యం బాబు, నియోజకవర్గ కోఆర్డినేటర్ బుద్దరాజు నవీన్‌బాబు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, కీసర శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సకిని బాబురావు, శ్రీను, ఉడతానేని రవి, వల్లభనేని రమణ, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.